ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ
అన్ని నియోజకవర్గాల్లో విజ్ఞాన్ పత్రికకు విలేఖరులు కావలెను
ఫోన్ నెం. 9951775293

VIGNAN PATRIKA

APTEL/2024/89102

# విజ్ఞాన్ పత్రిక

తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)

సంపుటి : 02 సంచిక : 71 ఎడిటర్ : కలికి ఉదయ్ కుమార్ రెడ్డి సోమవారం 13 ఏప్రిల్ 2026 పేజీలు : 04 వెల : 02





అమెరికావి గొంతెమ్మ కోరికలు..ఇరాన్
మా నిబంధనలను ఇరాన్ అంగీకరించలేదు : జేడీ వాన్స్
లెబనాన్‌పై ఆగని ఇజ్రాయిల్ దాడులు..ఆరుగురు మృతి
తదుపరి పరిణామాలపై ఉత్కంఠ
హార్ముజ్‌లో కదులుతున్న నౌకలు
ఇరాన్‌కు ఆయుధాలిస్తే పెను సమస్యలు తప్పవు
చైనాకు ట్రంప్ బెదిరింపులు..
నిరాధార ఆరోపణలన్న బీజింగ్
యుద్ధంలో 3,375 మంది ఇరాకీల మృతి
హార్ముజ్ జలసంధిని దిగ్బంధించండి : ట్రంప్ ఆదేశాలు
మా విశ్వాసం పొందలేకపోయారు : ఇరాన్ స్పష్టీకరణ
లెబనాన్‌పై కొనసాగిన దాడులు

పశ్చిమాసియాలో యుద్ధాన్ని ముగించి శాంతిని నెలకొల్పేందుకు ఇరాన్, అమెరికా మధ్య జరిగిన చర్చలు విఫలమయ్యా యి. సహేతుకం కాని డిమాండ్లను ముందుకు తెచ్చారంటూ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. తమ నియమ నిబంధనలకు ఇరాన్ అంగీకరించలేదని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ చెప్పగా అమెరికా చేసిన అర్థం పర్థం లేని డిమాండ్ల కారణంగానే చర్చలు విఫలమయ్యాయని ఇరాన్ ఆరోపించింది. యుద్ధంలో సాధించలేని వాటిని అమెరికా ప్రస్తావించిందని దుయ్యబట్టింది. శాంతి చర్చలు విఫలమైన నేపథ్యంలో పశ్చిమాసియాలో ఏం జరుగుతుందోనన్న భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో 21 గంటల పాటు ఇరాన్, అమెరికా ప్రతినిధుల మధ్య ప్రత్యక్షంగా జరిగిన సుదీర్ఘ చర్చలు విఫలమయ్యాయి. 'మేము ఒప్పందానికి రావడంలో విఫలమయ్యాం. ఇది దుర్వార్త. అమెరికాతో పోలిస్తే ఇరాన్‌కే ఇది మరింత దుర్వార్త అవుతుంది' అని అమెరికా ప్రతినిధి బృందానికి నేతృత్వం వహించిన జేడీ వాన్స్ వ్యాఖ్యానించారు. 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత తొలిసారిగా అమెరికా, ఇరాన్ మధ్య జరిగిన ఉన్నత స్థాయి చర్చలు విఫలమైన తర్వాత స్వదేశానికి తిరుగు ప్రయాణం కావడానికి ముందు ఆయన విలేకరులతో మాట్లాడారు. తమ నిబంధనలకు ఇరాన్ అంగీకరించలేదని ఆరోపించారు. అణ్వాయుధాలను అభివృద్ధి చేయబోమని, వాటిని త్వరితగతిన తయారు చేసేందుకు అవసరమైన ఉపకరణాలను పొందబోమని ఇరాన్ హామీ ఇస్తుందని భావించామని, కానీ అది జరగలేదని చెప్పారు. చర్చల సందర్భంగా తాము ఎంతో సానుకూలంగా వ్యవహరించామని చెప్పుకొచ్చారు. మంచి ఉద్దేశంతో ఇస్లామాబాద్ వచ్చామని, ఒప్పందం కోసం ఎంతగానో ప్రయత్నించామని, అయితే దురదృష్టవశాత్తూ దానిని సాధించలేకపోయామని తెలిపారు. ఇరాన్‌తో ఒప్పందం కుదరకపోయినప్పటికీ తమ ప్రతిపాదనలపై స్పందించడానికి ఆ దేశానికి కొంత సమయం ఇస్తామని అన్నారు. సుదీర్ఘంగా చర్చలు జరిపినప్పటికీ తమ మధ్య నెలకొన్న విభేదాలను ఇరు పక్షాలు పరిష్కరించుకోలేకపోయాయని, అందుకే ఒప్పందం కుదరలేదని చెప్పారు. తమకు అపూర్వ ఆతిథ్యమిచ్చిన పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, సైనిక దళాల ప్రధానాధికారి ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్‌లను ఆయన ప్రశంసలతో ముంచెత్తారు. చర్చల వివరాలను దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, విదేశాంగ మంత్రి మార్కో రుబియో, రక్షణ మంత్రి పీట్ హెగ్‌సేథ్, ఆర్థిక మంత్రి బెస్సెంట్‌లకు ఎప్పటికప్పుడు తెలియజేశామని వివరించారు. విలేకరుల సమావేశం తర్వాత వాన్స్ బృందం స్వదేశానికి బయలుదేరింది. **హార్ముజ్‌లో కదులుతున్న నౌకలు:** ఇరాన్, అమెరికా మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం నేపథ్యంలో హార్ముజ్ జలసంధిలో చమురు నౌకలు ఇప్పుడిప్పుడే నెమ్మదిగా కదులుతున్నాయి. లిబియా పతాకంతో సెరిఫోస్, చైనా పతాకంతో కాస్పెరల్ లేక్, హీ రంగ్ హారు నౌకలు హర్మ్యాజ్‌ను దాటాయి. వీటిలో ప్రతి నౌకకు రెండు మిలియన్ బ్యారల్స్ చమురును రవాణా చేయగల సామర్థ్యం ఉంది. థాయిలాండ్‌కు చెందిన ఏడు చమురు నౌకలు ఇరాన్ అనుమతుల కోసం హర్మ్యాజ్‌లో నిలిచి ఉండగా వాటిలో ఒక్కటైన సెరిఫోన్‌కు క్లియరెన్స్ లభించింది. ఈ నౌక సౌదీ అరేబియా నుంచి యూఏఈకి చమురును తీసుకొని మార్చిలో బయలుదేరింది. సెరిఫోన్ ఈ నెల 21న మలేసియాలోని మలక్కా ఓడరేవుకు చేరుకునే అవకాశం ఉంది. కాగా ఓషన్ థండర్ అనే నౌక ఇరాక్ ముడి చమురుతో గత వారమే హార్ముజ్‌ను దాటింది. ఇరాక్ చమురును రవాణా చేస్తున్న కాస్పరల్ లేక్ నౌక తూర్పు చైనాలోని జౌషన్ ఓడరేవుకు మే 1న చేరుకుంటుంది. సౌదీ ముడి చమురుతో హర్మ్యాజ్‌ను దాటిన హీ రంగ్ హాయ్ నౌక ఎక్కడికి వెళుతోందో తెలియడం లేదు. ఇరాన్‌కు ఆయుధాలతో నింపిన నౌకలను సరఫరా చేస్తే 'పెను సమస్యల'ను ఎదుర్కోవాల్సి వస్తుందని చైనాను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదివారం బెదిరించారు. రాబోయే వారాలలో ఇరాన్‌కు గగనతల రక్షణ వ్యవస్థలను, మాన్‌పాడ్స్‌ను (క్షిపణి విధ్వంసక వ్యవస్థలు) సరఫరా చేసేందుకు చైనా సన్నాహాలు చేస్తోందంటూ అమెరికా ఇంటెలిజెన్స్ విభాగం సమాచారం ఇచ్చిన నేపథ్యంలో ట్రంప్ ఈ బెదిరింపులకు దిగారు. ఒకవేళ చైనా ఆ పని చేస్తే పెద్ద సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన విలేకరుల సమావేశంలో హెచ్చరించారు. అయితే దీనిపై ఆయన మరింత వివరణ ఏదీ ఇవ్వలేదు. ఇంటెలిజెన్స్ అంచనాలతో సంబంధమున్న ముగ్గురు వ్యక్తులు ఇచ్చిన సమాచారాన్ని ఉటంకిస్తూ సీఎన్ఎన్ వార్తా సంస్థ ఈ సమాచారాన్ని అందించింది.


## తారెత్తిస్తున్న ఎండలు, వడగాడ్పులు

కడప జిల్లా అత్యధికంగా 43.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
రాష్ట్రంలో తారెత్తిస్తున్న ఎండలు, వడగాడ్పులు
ఇవాళ కడప జిల్లా పొట్టిపాడులో అత్యధికంగా 43.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
రేపు కోస్తా, రాయలసీమ జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం



## రైజింగ్ అమరావతి

భవిష్యత్తులో పెట్టుబడులు ఇంకా పెరుగుతాయని రైతుల ఆశాభావం
రాజధానిపై కూటమి ప్రభుత్వ చర్యలతో మంచి ఫలితాలు
చాలా వేగంగా జరుగుతోన్న అమరావతి పనులు
వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో దెబ్బతిన్న అమరావతి ప్రతిష్ట
అమరావతి బ్రాండ్‌ను చంద్రబాబు పునరుద్ధరిస్తున్నారన్న రాజధాని రైతులు
తుదిమెరుగు దిద్దుకుంటున్నా భవనాలు
అమరావతి నిర్మాణాన్ని ఇక ఎవరూ ఆపలేరు
మరిన్ని నిధులు సమకూర్చుకోవాలి
సుర్బానా-జురాంగ్ సంస్థకు బాధ్యతలు






## పుర ఎన్నికలకు సన్నాహాలు

**13 నగరాలు, 87 పట్టణాల్లో మొదలైన పునర్విభజన**
**కొత్తగా పెరగనున్న 736 డివిజన్లు, వార్డులు**
**రిజర్వేషన్లు, ఓటర్ల జాబితాల ప్రచురణకు కసరత్తు**
**డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఆధారంగా రిజర్వేషన్లు**
**కోర్టు కేసులు తేలాకే మరో 23 చోట్ల ఎన్నికలు**

రాష్ట్రంలో పురపాలక ఎన్నికల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లు మొదలయ్యాయి. 13 నగరపాలక సంస్థలు, 87 పురపాలక సంఘాలు, నగర



## గ్లోబల్ ఐటీ హబ్‌గా విశాఖపట్నం

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఐటీ సంస్థ ఐబీఎం నూతన కార్యాలయాన్ని విశాఖపట్నంలో ఏర్పాటు
విశాఖపట్నంలో మరో ఐటీ దిగ్గజ కంపెనీ
లాన్సమ్ స్క్వేర్ భవనంలో ఐబీఎం ఆఫీస్
ట్వీట్ చేసిన ఐటీ మంత్రి నారా లోకేష్



# నిజానికి ఛాయిస్ లేదు

నిజానికి అబద్ధానికి
చాలా తేడా ఉంది
అబద్ధం చెప్పే వారు
అలవాటుగా చెబుతూనే ఉంటారు
అటువంటి వాళ్ళకి
నిజంకన్నా అబద్ధంతోనే
ఎక్కువ పరిచయాలుంటాయ్
నిజం చెప్పేవారు మాత్రం
ఒకే ఒక్క విషయాన్ని
పదే పదే చెప్తుంటారు
అవసరానికి ఒక్క అబద్ధం చెబితే
దాన్ని కప్పి పుచ్చుకోవడానికి
మళ్ళీ మళ్ళీ అబద్ధం
చెబుతూనే ఉండాలి
మనం జీవించిన కాలంలో
ఒక్కసారి వెనక్కి తిరిగి చూస్తే
అన్నీ అబద్ధాలే నిండి ఉంటాయి
నువ్వు ఉన్నది ఉన్నట్టుగా
మాట్లాడి చూడు తెలుస్తుంది
నీవైపు ఒక్కడు నిలబడడు
ఉన్నవి లేనట్లుగా
లేనివి ఉన్నట్లుగా
నువ్వు మాట్లాడి చూడు
ఇంక నీ చుట్టు పక్కల
గుంపులు గుంపులు చేరుతారు
నిజం అనేది మాత్రం
ఒక్కటే ఉంటుంది
నువ్వు చెబితే నిజమే చెప్పాలి
అబద్ధానికి ఎన్నో
ఛాన్సులుంటాయ్
నిజానికి మాత్రం వేరే ఛాయిస్
ఉండదు.



**రచన : కె.మురళీమోహన్ రాజు**
**నెల్లూరు.**
**చరవాణి : 9866179385**

# పూలే ఆశయ సాధనే మా లక్ష్యం

**–బీసీల న్యాయమైన డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలి**
**–బీసీలకు ముఖ్యమంత్రి న్యాయం చేస్తారని ఆశిస్తున్నాం**
**–6వ రోజు రిలే దీక్షకు బీసీ సంఘాలు సంపూర్ణ మద్దతు**
**–బీసీ సంఘాలకు ధన్యవాదములు తెలిపిన బీసీవై పార్టీ జిల్లా అధ్యక్షులు బుధవరపు బాలాజీ**



**నెల్లూరు (విజ్ఞాన్ రిపోర్టర్) ఏప్రిల్ 12** ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ పూలే ఆశయాలు సాధించటమే భారత చైతన్య యువజన పార్టీ లక్ష్మని బీసీల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణే పరిష్కరించాలని భారత చైతన్య యువజన పార్టీ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కన్వీనర్ బుధవరపు బాలాజీ పేర్కొన్నారు నిన్నటి రోజున బీసీ సంఘాల ప్రతినిధులు ముఖ్యమంత్రునీ కలిసిన సందర్భంలో ప్రధానితో చర్చించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని ముఖ్యమంత్రి మాటలతో బీసీలకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ రాజధాని మంగళగిరి ప్రాంతంలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టినందున ఆయనకు మద్దత గా తాము చేస్తున్న 6వరోజు రిలే నిరాహార దీక్షకు అన్ని కుల సంఘాలు మద్దతు ప్రకటించారని అందుకు వారికి మా పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సోమ గోపాల్, బీసీ సంఘాల నేతలు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సమాధి శ్రీనివాసులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మి నాగకిషోర్ మహిళా కార్యదర్శి రావుల వెంకట జ్యోతి జాతీయ కార్యదర్శి వితపు లలితారం జాతీయ మహిళా కార్యదర్శి పెరుమలపద్మజా యాదవ్ జాతీయ మహిళా ఉపాధ్యక్షురాలు కొమర విజయమ్మ పద్మశాలి జిల్లా మహిళా అధ్యక్షురాలు సోమ అనురాధ గూడురు నియోజకవర్గ కో కన్వీనర్ మురారి మధు ఎల్లసిరి మధు,మత్స్యకార సంఘం నాయకులు కొమర వేణుగోపాల్ సెల్వం వెంకటరత్నంమరియు వడ్డెర సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పదవీ విరమణ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు (విజ్ఞాన్ రిపోర్టర్) ఏప్రిల్ 12** లింగసముద్రం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అధికారి గుంటుపల్లి శ్రీనివాసులు పదవీవిరమణ కార్యక్రమం కందుకూరు పట్టణంలోని లక్ష్మీతిరుమల కళ్యాణ మండపంలో ఆదివారం మధ్యాహ్నం జరిగింది ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరై, శ్రీనివాసులు దంపతులను ఘనంగా సత్కరించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగిగా గుంటుపల్లి శ్రీనివాసులు చక్కటి సేవలు అందించారని, మంచి అధికారిగా ప్రజల్లో గుర్తింపు పొందారని ప్రశంసించారు. శ్రీనివాసులు శేషజీవితం ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలని నాగేశ్వరరావు గారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

# భైరవకోనలో ఘనంగా 'ధార్మిక సదస్సు'

**-భక్తుల వినతులకు సానుకూల స్పందన**



**కనిగిరి (విజ్ఞాన్ రిపోర్టర్) ఏప్రిల్ 12,** కందుకూరు నియోజకవర్గంలో స్థానిక శ్రీ భైరవేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఆంధ్రప్రదేశ్ దేవదాయ ధర్మదాయ శాఖ మరియు హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ ( హెచ్ డి పి టి) ఆధ్వర్యంలో ఆదివారం 'ధార్మిక సదస్సు' ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కనిగిరి ఆర్డీవో ముఖ్య అతిథిగా పాల్గొనగా, దేవస్థానం కార్యనిర్వహణాధికారి వంశీ కృష్ణారెడ్డి, ట్రస్ట్ బోర్డు సభ్యులు మరియు హెచ్ డి పి టి ప్రతినిధులు హాజరై భక్తుల సమస్యలు, ఆలయ అభివృద్ధిపై చర్చించారు.

**కనిగిరి ఎమ్మెల్యే మరియు హెచ్ డి పి టి చైర్మన్ల భేటీ :** సదస్సుకు ముందుగా, తెల్లవారుజామున స్థానిక శాసనసభ్యులు ముక్కుఉగ్ర నరసింహారెడ్డి, భైరవకోన క్షేత్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు హెచ్ డి పి టి చైర్మన్ ని వ్యక్తిగతంగా కలిసి ఆలయ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. అనంతరం ఇరువురు కలిసి స్వామి వారిని దర్శించుకుని,పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

**సదస్సు ముఖ్యాంశాలు:** రవాణా సౌకర్యం: మార్కాపురం నుండి భైరవకోనకు బస్సు సౌకర్యం కల్పించాలని భక్తులు కోరగా, కనిగిరి ఆర్డీవో సానుకూలంగా స్పందించారు. భక్తుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా త్వరలోనే బస్సు సర్వీసులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. సామాజిక మరియు ధార్మిక కార్యక్రమాలు: దేవాలయంలో నిరుపేదలకు సామూహిక వివాహాలు మరియు చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాలు క్రమ పద్ధతిలో నిర్వహించాలని నిర్ణయించారు ఆదరణ లేని గుడులలో దీపారాధన: మారుమూల ప్రాంతాల్లో ఆదరణకు నోచుకోని దేవాలయాలలో భక్తుల సహకారంతో దీపం వెలిగించే నూతన కార్యక్రమాన్ని హెచ్ డి పి టి ద్వారా ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. ఆలయ మర్యాదలు పర్యావరణం: ఆలయ పవిత్రతను కాపాడుతూ, సాధారణ భక్తులకు ఇబ్బంది కలిగించే వి.ఐ.పి కల్చర్ను తగ్గించాలని, ఆలయ మర్యాదలు పాటించాలని నిర్ణయించారు. అలాగే దేవాలయ ప్రాంగణంలో 'దేవతా వృక్షాలను' పెంచి పర్యావరణాన్ని కాపాడాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దాసరి శ్రీనివాసులు, ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కనిగిరి ఆర్డీవో. శివరామిరెడ్డి, హైందవ సనాతన సాదు, సంత పరిషత్ జాతీయ అధ్యక్షులు శ్రీశ్రీ త్రిపుర భైరవేశ్వర నంద స్వామీజీ, జాతీయ బ్రాహ్మణ యువజన కార్యదర్శి సంగరాజు సాయి మనోజ్ ,ట్రస్ట్ బోర్డ్ సభ్యులు ముద్దులూరు వెంకట్ రాజు, , ఏ. కొత్తపల్లి సర్పంచ్ ముప్పాళ్ళ శ్యామల నారాయణరాజు, ముప్పాళ్ళ విక్రమ్ రాజు,. కారుమంచి శేష సాయి తేజ, వాలిచర్ల అంబరీష్, వాలిచర్ల సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

# ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బుర్రా



**కనిగిరి ( విజ్ఞాన్ రిపోర్టర్) ఏప్రిల్ 12** కనిగిరి లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు జరిగిన అమ్మవారి పున:ప్రతిష్టకార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసన సభ్యులు మధుసూదన్ యాదవ్ ఈ సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం పాలకవర్గం సభ్యులు మాజీ శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ కి ఘన స్వాగతం పలికి దుశాల్వాతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేయడం జరిగింది

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి మానుగుంట



**కందుకూరు ( విజ్ఞాన్ రిపోర్టర్) ఏప్రిల్ 12** కందుకూరు నియోజకవర్గం ఉలవపాడు మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన గోసుల రాజశేఖర్ రెడ్డి వివాహ కార్యక్రమానికి సింగరాయకొండ సాయి శ్రీనివాస కళ్యాణ మండపానికి విచ్చేసిన మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి ఈ సందర్భంగా రాజారెడ్డి నవ దంపతులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మానుగుంట కుటుంబ అభిమానులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో హాస్టల్లో ఆస్మితక తనిఖీ చేసిన ఇంటూరి



**కందుకూరు (విజ్ఞాన్ రిపోర్టర్) 12** కందుకూరు నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్‌లో సమస్యలు, సిబ్బంది పనితీరుపై ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆకస్మిక తనిఖీలు ప్రారంభించారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా, వారికి అన్ని సౌకర్యాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటున్నారు ఆదివారం మధ్యాహ్నం కందుకూరు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల వసతి, భోజనం, పరిశుభ్రత, మౌలిక సదుపాయాలపై అధికారులను ప్రశ్నించి, లోపాలు ఉంటే వెంటనే సరిచేయాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

# గ్రామ అభివృద్ధికి కమిటీలు కీలకం

**– కావలి మ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి వెల్లడి**
**– చంద్రబాబు నగర్ మత్స్యకార కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే**



**అల్లూరు (విజ్ఞాన్ రిపోర్టర్) ఏప్రిల్ 12** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం అల్లూరు మండలం అల్లూరు గ్రామంలో గ్రామ అభివృద్ధి, సంప్రదాయాల పరిరక్షణకు గ్రామ స్థాయిలో ఏర్పడిన కమిటీలు ఎంతో ముఖ్యమని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం అల్లూరు మండలం ఇస్కపల్లి పంచాయతీ లోని చంద్రబాబు నగర్ లో మత్స్యకారులు నియమించుకున్న నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మత్స్యకారులను సత్కరించి, అభినందనలు తెలిపారు. ముందుగా స్థానిక ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా కలిసి పెద్ద కాపు, రెండవ కాపు, మూడవ కాపు వంటి బాధ్యతలను పంచుకొని, ఒకరిని మంత్రి, మరొకరిని క్యాషియర్‌గా నియమించుకొని కమిటీని ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. గ్రామంలోని ఆచారాలు, సంప్రదాయాలు, ఉత్సవాలను సమన్వయంతో నిర్వహించేందుకు ఈ కమిటీలు ఉపయోగపడతాయని ఎమ్మెల్యే అన్నారు. గ్రామ ప్రజలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు తాను, తన బృందం సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు. కాలనీలు, పెన్షన్లు వంటి పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. రాజకీయంగా, సామాజికంగా ప్రజలకు అవసరమైన ప్రతి అంశంలో న్యాయం జరిగేలా చూస్తామని, గ్రామాభివృద్ధికి తాము తోడుగా ఉంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కమిటీ సభ్యులు గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామ కమిటీ ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించిన గ్రామస్తులకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బీద గిరిధర్, పలగాటి శ్రీనివాసులు రెడ్డి, ఊటు శ్రీకాంత్ రెడ్డి, హరికృష్ణ, స్థానిక నాయకులు, కార్యకర్తలు, మత్స్యకారులు, తదితరులు పాల్గొన్నారు.

# కీర్తిశేషులు గుడిపాటి ఏసమ్మ 17 వర్ధంతి జ్ఞాపకార్థం కార్యక్రమం



**విజ్ఞాన దినపత్రిక మణికుమార్ కారంపూడి (ఏప్రిల్ :13 )** పల్నాడు జిల్లా కారంపూడి మండలం లో నరమాలపాడు గ్రామంలో సెవెంత్ డే చర్చి లో కీర్తిశేషులైన గుడిపాటి ఏసుమ్మ 17 వర్ధంతి జ్ఞాపకార్థం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పాల్గొన్న ఏసమ్మ గారి ప్రథమ కుమారుడు గుడిపాటి మణి కుమార్ ఆధ్వర్యంలో నెంబర్ గేమ్ నిర్వహించారు. ఈ గేమ్ లో పాల్గొన్న వారికి బహుమతులు అందించడం జరిగింది . ముఖ్య అతిథిగా సంఘసేవకురాలు ఖమ్మం పాటి వసంతకుమారి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెవెంత్ డే చర్చి సంఘస్తులు మరియు సభ్యులు తదితులు పాల్గొన్నారు.

# జగనన్న జువ్వలదిన్నె పర్యటనను విజయవంతం చేయండి: కాటంరెడ్డి




**అల్లూరు ( విజ్ఞాన్ రిపోర్టర్) ఏప్రిల్ 12** మన ప్రియతమ నాయకులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మెహన్ రెడ్డి ఏప్రిల్ 15వ తేదీన కావలి నియోజకవర్గం లోని జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ను సందర్శించనున్నారు మత్స్యకారుల సౌకర్యార్థం వాళ్ళ మత్స్య సంపదను మార్కెట్ చేసుకొనుటకు అనువుగా ఫిషింగ్ హార్బర్ ను ఏర్పాటు చేయడమైనది ప్రస్తుత ప్రభుత్వం హయాంలో ఫిషింగ్ హార్బర్ ను ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చుటకు మంత్రి నారా లోకేష్ బాబు శంకుస్థాపన చేయడం జరిగింది దీని గురించి మత్స్యకారులతో గాని ఆ గ్రామ నాయకులతో గానీ ఎవరితో సంప్రదించకుండా శంకుస్థాపన చేయడం మత్స్యకారులకు ఇబ్బంది కలుగునని మత్స్యకారులందరూ తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారు కావున జగన్ మోహన్ రెడ్డి మత్స్యకారుల తోటి సంప్రదించి మత్స్యకారులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వంతో పోరాడి వారికి అన్యాయం జరగకుండా చేయడానికి వస్తున్నారు కావున పై కార్యక్రమానికి వైయస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అందరూ పాల్గొని పై కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా కోరడమైనది

# ఇస్కపల్లిలో మత్స్యకారుల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి**



**అల్లూరు ( విజ్ఞాన్ రిపోర్టర్) ఏప్రిల్ 12** నెల్లూరు జిల్లా, అల్లూరు మండలం ఇస్కపల్లి (చంద్రబాబు నగర్)లో కాపుల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. మత్స్యకారుల ఆహ్వానం మేరకు కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కాపులను అభినందించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి కాపులు,మత్స్యకారులు,పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు, ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బీద గిరి, మత్స్యకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కారంపూడి గ్రామంలో పిచ్చికుక్కల స్వైర విహారం

- పిచ్చికుక్కల బెడద నుంచి రక్షించండి
- చిన్న చిన్న పిల్లలపై వృద్ధులపై దాడులు
- బెంబేలెత్తుతున్న ప్రజలు.
- పాదచారులు నడిచి వెళ్లలేని పరిస్థితి
-కుక్కల నివారణ కు చర్యలు చేపట్టాలి.
-అధికారులు నిర్లక్ష్యం







**విజ్ఞాన్ దినపత్రిక, మణికుమార్, కారంపూడి(ఏప్రిల్:13)** స్థానిక కారంపూడి మండల పరిధిలోని దాచేపల్లి రోడ్డు నందు తోట బజారు పరిసర ప్రాంతాలలో ఆదివారం సుమారు పదిమంది పిల్లలు వృద్ధులపై పిచ్చి కుక్కలు దాడులు చేశాయి. గ్రామంలో ఎక్కడ చూసినా కుక్కల బెడద ఎక్కువవుతోంది. రోజు రోజుకూ శునకాలు జనంపై దాడులు చేస్తూ ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. రోడ్లపై, ఇళ్ల వద్ద, దుకాణాల్లో, వీధులలో కుక్కలు స్వైర విహారం చేస్తూ స్థానిక ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నాయి. కుక్కల నుండి రక్షించుకునేందుకు ప్రజలు పెద్ద యుద్ధమే చేయాల్సి వస్తోంది. ప్రజలు తమ పిల్లలను పాఠశాలలకు పంపించాలన్నా, నిత్యావసర సరుకులు, కూరగాయలు వంటివి తీసుకు రావడానికి వీధులలోనికి వెళ్లినా కుక్కలు ప్రజలను వెంటాడి తరుముతున్నాయి. స్థానిక మండల కేంద్రమైన కారంపూడి గ్రామంలోని కుక్కలు తండోప తండోపాలుగా తిరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదంటూ పలువురు ఆరోపిస్తున్నారు. విచ్చల విడిగా కుక్కలు స్వైర విహారం చేస్తున్నప్పటికీ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మండల కేంద్రంలో పిచ్చి కుక్కల దాడులతో జనాలు పలుమార్లు తీవ్ర గాయాల పాలవుతున్నారు. ప్రాణాలకు ముప్పు వాటిల్లే విధంగా పిచ్చికుక్కల దాడిలో గాయాల పాలు కావలసి వస్తుంది. ఇలాంటి ఘటనలు జరగక మునిపే ముందు జాగ్రత్త చర్యలు చేపట్టి కుక్కల బెడదను నివారించాలని గ్రామస్తులు పంచాయితీ అధికారులకు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా కుక్కల బారి నుండి స్థానిక ప్రజలను కాపాడాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# పోలీస్ స్టేషన్ లో సిఐ చిన్న మల్లయ్య పై చప్పిడి రాము ఫిర్యాదు




**విజ్ఞాన దినపత్రిక, మణికుమార్,కారంపూడి (ఏప్రిల్:13)** కారంపూడి పోలీస్ స్టేషన్ లో సిఐ చిన్న మల్లయ్య పై చప్పిడి రాము ఆదివారం ఫిర్యాదు చేశారు.. వైసిపి హయాం 2024లో కారంపూడి పోలీస్ స్టేషన్ లో సిఐగా బాధ్యతలు స్వీకరించిన కొన్ని రోజులకి పట్టణంలోని ఓ టీ స్టాల్ వద్ద టీ తాగుతున్న చప్పిడి రాముపై దురుసుగా ప్రవర్తించి, రివాల్వర్ పెట్టి బెదిరించిన ఘటనలో సీఐ చిన్న మల్లయ్య పై మంత్రి నారా లోకేష్ కు ఇటీవల చప్పిడి రాము ఫిర్యాదు చేసిన విషయం అందరికి తెలిసిందే.. దీంతో మంత్రి నారా లోకేష్ స్పందించరు... మంగళగిరిలోని సిఐడి కార్యాలయంలో పనిచేస్తున్న సీఐ చిన్న మల్లయ్యను పోలీస్ అధికారులు సస్పెండ్ చేశారు. దీంతో చప్పిడి రాము ఇలాంటివారిని పూర్తిగా విధులు నుండి తొలగించాలంటూ కారంపూడి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీంతో కారంపూడి ఎస్ఐ వాసు కు చప్పిడి రాము పిర్యాదు చేశారు. కారంపూడి మండలంలో తెలుగుదేశం పార్టీలో కీలక నేతక వ్యవహరిస్తున్న సమయంలో తనపై అక్రమ కేసులు బనాయించాలని ఉద్దేశంతో సిఐ చిన్న మల్లయ్య ఆ విధంగా పన్నాగం పన్నాడని చప్పిడి రాము మండిపడ్డాడు. టీ తాగడానికి వచ్చిన తనపై ఆలా ప్రవర్తించడం చాలా బాధ వేసింది అన్నారు. అలాంటి సిఐ పై కఠినంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని అయన కోరారు. కార్యక్రమంలో గొల్ల సురేష్ యాదవ్, కటికల బాలకృష్ణ, నాగారపు రాముడు, బాణావత్ బాలునాయక్ తదితరులు పాలుగోన్నారు.

# నాడు ఎన్టీఆర్ ఆస్తి హక్కు - నేడు మోడి, బాబు చట్టసభల్లో రిజర్వేషన్ హక్కు

- పార్లమెంటులో నారీ శక్తి వందన్ అధినియం బిల్లు ప్రవేశపెట్టనున్న ప్రధాని మోడి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి పార్టీల పెద్దలకు ధన్యవాదాలు.
- మహిళా రిజర్వేషన్ బిల్లు భారతదేశ చరిత్రలో చారిత్రక ఘట్టం.
- స్థానిక సంస్థల మహిళా ప్రజా ప్రతినిధులు తమ పాలనా దక్షతతో ప్రజా సమస్యల పరిష్కారంలో ముందున్నారు.
- చట్టసభల్లో మహిళా ప్రాతినిధ్యం పెరగడం దేశాభివృద్ధికి శుభపరిణామం : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.




తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యత యిస్తోందన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి . కేంద్రంలోని ఎన్డిఎ కూటమి ప్రభుత్వం పార్లమెంటులో మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ నారీ శక్తి వందన్ అధినియం బిల్లు పెట్టనున్న నేపథ్యంలో తెలుగుదేశం, బిజెపి మరియు జనసేన మహిళా నాయకులతో కలిసి నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్ లోని ఆమె కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు పెట్టాలన్న ఎన్డీఏ ప్రభుత్వ నిర్ణయాన్ని భారతదేశ చరిత్రలో చారిత్రక ఘట్టంగా అభివర్ణించారు. గతంలో నందమూరి తారక రామారావు మహిళలకు ఆస్తి హక్కు కల్పించి విప్లవాత్మక మార్పుకు నాంది పలికారని అదే బాటలో చంద్రబాబు నాయుడు గారు మహిళల ఆర్థిక స్వావలంబనకు అడుగులు వేశారని ఆమె గుర్తుచేశారు. స్థానిక సంస్థలు, ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం వల్ల నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ప్రశంసించారు. దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ భారత పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్ణయం దేశ చరిత్రలో నిలిచిపోతుందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల ద్వారా సర్పంచులుగా, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు ఛైర్మెన్లుగా ఎన్నికైన మహిళా ప్రజా ప్రతినిధులు తమ పాలనా దక్షతతో అద్భుతాలు సృష్టిస్తున్నారన్నారు. పరిమిత వనరులతో కుటుంబాన్ని నడిపే నేర్పు ఉన్న మహిళలు, ప్రభుత్వ వనరులను కూడా వృధా కాకుండా ప్రజా ప్రయోజనాలకు మళ్లించడంలో మేటి అని నిరూపిస్తున్నారని అన్నారు. నెల్లూరు జిల్లాలో సారా ఉద్యమాన్ని నడిపిన దోబగుంట రోశమ్మ స్ఫూర్తితో మహిళలు తలచుకుంటే ఏదైనా సాధించగలరని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గుర్తుచేశారు. చట్టసభల్లో మహిళలు ఉంటే అట్టడుగు వర్గాల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం దొరుకుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళలు కేవలం ఓటర్లుగానే కాకుండా దేశ గమ్యాన్ని మార్చే నాయకులుగా ఎదగాలని ఆమె పిలుపునిచ్చారు. చట్టసభల్లో మహిళా ప్రాతినిధ్యం పెరగడం దేశాభివృద్ధికి శుభపరిణామమని పేర్కొంటూ ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దత్తు గా .సమావేశం..!



భారతీయ జనతా పార్టీ మహిళా నేతలఆధ్వర్యంలో ఆదివారం నెల్లూరు లోని విపిఆర్ కార్యాలయం లో కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నారీ శక్తి వందన్ అధినియం (మహిళా రిజర్వేషన్ బిల్లు) కు మద్దతుగా కూటమి భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ మహిళా నాయకులందరూ కలిసి చర్చించారు.. ఈ సందర్భంగా బిజెపి మహిళా మోర్చా నెల్లూరు జిల్లా అధ్యక్షురాలు ప్రవీణారెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ కల ఈ చట్టం అని,మహిళల దశాబ్దాల కల సాకారమని, దేశ రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని గణనీయంగా పెంచుతుందని మహిళలందరూ తరపున ప్రధాని కి కృతజ్ఞతలు తెలిపారు, తదుపరి ఈ యొక్క కార్యక్రమం ఇన్చార్జి దేవిక చౌదరి మాట్లాడుతూ మన రాష్ట్రమంతా ఈ విషయం మీద ప్రెస్ మీట్ లు పెట్టి మహిళలకి చట్టసభలలో 33 శాతం ను చట్టబద్ధం ఇస్తున్న సందర్భంగా మోడీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథి కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఎన్నో రోజులుగా అవాంతరాల మధ్య అందరు ఎదురుచూస్తున్న మహిళా రిజర్వేషన్ బిల్లు రానే వచ్చిందని ఎన్ డి ఏ ప్రభుత్వం ఏప్రిల్ 16,18 మధ్యలో ప్రవేశపెట్టబోతున్నారని సమావేశానికి హాజరైన అన్ని పార్టీ మహిళా నాయకులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. దశాబ్దాల నిరీక్షణ జనాభాలో సగమైన కోట్ల మంది మహిళలకు గుర్తింపు వస్తుందన్నారు. గతంలో స్వర్గీయ ఎన్టీ రామారావు మహిళలకు ఆస్తి హక్కు అలాగే రిజర్వేషన్ కల్పించారని గుర్తు చేస్తూ మన ప్రధాని మోదీ మహిళ సాధికారిత కోసం పనిచేస్తూ మహిళలు అన్ని కోణాల్లో తమ శక్తి సామర్థ్యాలను విరూపించుకోగలరని ఈ యొక్క సున్నితమైన అంశాన్ని చట్టబద్ధం చేస్తున్నారని ఇది ఎంతో గొప్ప విషయం అని దేశాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని గుర్తించిన నేత మన ప్రధాని అని దేశంలో మహిళలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు పరిష్కారం చూపే విధంగా కేంద్రం పనిచేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ చైర్మన్ సుప్రజ, కరణం సుభాషిని బీజేపీ, జనసేననాయకులు నాగలక్ష్మి కవిత భూలక్ష్మి గునుకల విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

# కలిగిరిలో ఘనంగా శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన శంఖుస్థాపన..!

-శంఖుస్థాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ..!
-పరమశివుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్ష..!



**కలిగిరి విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్ ఏప్రిల్ 12** కలిగిరి మండల కేంద్రంలో శ్రీ పర్వతవర్ధిని సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థాన శంఖుస్థాపన మహోత్సవం భక్తి, శ్రద్ధ, ఆధ్యాత్మికతల సమ్మేళనంగా ఘనంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర కార్యక్రమానికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ విచ్చేసి, స్వామివారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడుతూ, మంత్రోచ్చారణల నడుమ ఆధ్యాత్మిక వాతావరణం అలుముకుంది. గ్రామస్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై ఈ శుభకార్యాన్ని మరింత వైభవంగా నిలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, పరమశివుడి కృప కలిగిరి మండలంలోని ప్రతి కుటుంబంపై ఎల్లప్పుడూ నిలిచి ఉండాలని ఆకాంక్షించారు. స్వామివారి దీవెనలతో ప్రజల జీవితాల్లో శాంతి, సౌఖ్యం, ఆనందం నిండాలని, రైతులు పాడిపంటలతో సమృద్ధిగా వర్ధిల్లాలని కోరుకున్నారు. అలాగే ఈ దేవస్థానం నిర్మాణం పూర్తయిన తరువాత ఇది ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెంది, ప్రాంత ప్రజల ఆత్మీయ విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. భక్తి మార్గంలో నడుస్తూ సమాజంలో సత్సంకల్పాలు పెంపొందాలని, అందరూ కలిసికట్టుగా అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.


# విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి




నెల్లూరు: విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (యూఖ) ప్రాంగణంలోని ఎన్ఎస్ఎస్ యూనిట్--3 ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ?అనంతరం ఆయన ప్రసంగిస్తూ.. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, మహిళా విద్యాభివృద్ధి కోసం మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. పూలే ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకమని, యువత ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ?విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి. హెచ్. విజయ మాట్లాడుతూ.. సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణ కోసం పూలే చేసిన సేవలు ఎంతో గొప్పవని తెలిపారు. ఆయన చూపిన మార్గం నేటి యువతకు ఆదర్శమని, విద్యార్థులు సమాజ సేవలో చురుకుగా పాల్గొంటూ పూలే ఆశయాలను సాధించే దిశగా అడుగులు వేయాలని సూచించారు. సమానత్వం, విద్యా హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం ఎంతో ప్రేరణాత్మకమన్నారు. ?ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్ అల్లం మాట్లాడుతూ.. పూలే జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సమాజ సేవలో ముందుండి పనిచేస్తూ పూలే ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ?ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధ్యాపకులు, సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# యువతలో పెరుగుతున్న కోలన్ క్యాన్సర్ కేసులు

-ముందస్తు పరీక్షలతో ప్రాణాలు కాపాడుకోవచ్చు : డాక్టర్ జి. రంగరామన్



**విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్ :** ఒకప్పుడు 50 ఏళ్లు పైబడిన వారిలో ఎక్కువగా కనిపించే కోలన్ క్యాన్సర్ (ప్రేగు క్యాన్సర్) ప్రస్తుతం 30 నుంచి 40 ఏళ్ల వయస్సు గల యువతలో కూడా వేగంగా పెరుగుతోందని మెడికల్ హాస్పిటల్ ప్రముఖ కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ జి. రంగరామన్ తెలిపారు. జీవనశైలి మార్పులు, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, వ్యాయామం లేకపోవడం వంటి కారణాల వల్ల ఈ వ్యాధి యువతలో ఎక్కువగా కనిపిస్తోందని ఆయన హెచ్చరించారు. ఆయన మాట్లాడుతూ, "అతిగా జంక్ ఫుడ్, ప్రాసెస్ చేసిన ఆహారం, రెడ్ మీట్ తీసుకోవడం, పండ్లు, కూరగాయలు, ఫైబర్ ఉన్న ఆహారం తక్కువగా తీసుకోవడం వల్ల ప్రేగు ఆరోగ్యం దెబ్బతింటోంది. అదేవిధంగా గంటల తరబడి కూర్చుని పని చేయడం, ఊబకాయం, పొగాకు వాడకం, మితిమీరిన మద్యపానం కూడా కోలన్ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతున్నాయి'' అని తెలిపారు. మలవిసర్జనలో మార్పులు, మలంతో రక్తం రావడం, కడుపులో నొప్పి, గ్యాస్, కారణం లేకుండా బరువు తగ్గడం, అధిక అలసట వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. "మలంతో రక్తం వస్తే చాలా మంది దానిని పైల్స్‌గా భావించి వదిలేస్తారు. కానీ కొన్ని సందర్భాల్లో అది కోలన్ క్యాన్సర్‌కు ప్రారంభ సంకేతం కావచ్చు. ముందుగానే గుర్తిస్తే ఈ వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చు" అని ఆయన తెలిపారు. 45 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా కోలనోస్కోపీ పరీక్ష చేయించుకోవాలని, కుటుంబంలో క్యాన్సర్ చరిత్ర ఉన్నవారు ఇంకా ముందుగానే స్క్రీనింగ్ ప్రారంభించాలని ఆయన సూచించారు. ఆరోగ్యకరమైన ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం, బరువు నియంత్రణతో కోలన్ క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం దిశగా యువత అడుగులు



నెల్లూరు రాంజీ నగర్ వైసీపీ సిటీ ఆఫీసులో.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ నియోజకవర్గ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని వైసిపి యూత్ వింగ్ జిల్లా సెక్రటరీ లిగుడిశివ ఆధ్వర్యంలో పలువురు యువత.. కలిశారు. ఈ సందర్భంగా నెల్లూరు నగర నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం దిశగా చంద్రశేఖర్ రెడ్డి చేస్తున్న కార్యక్రమాలతో ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చేరువవుతున్నారని వారు తెలియజేశారు. పార్టీని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు.. యువత పనిచేస్తుందని లిచంద్రశేఖర్ రెడ్డికి వారు తెలియజేశారు.

VIGNAN PATRIKA

# జనరల్ న్యూస్

సోమవారం 13 ఏప్రిల్ 2026



## ఐఐటి మెంటర్అకాడమీ సెయింట్ జాన్స్ స్కూల్ విద్యార్థులు “విజయభేరి”





**విజ్ఞాన దినపత్రిక,మణికుమార్ కారంపూడి (ఏప్రిల్ 13)** పల్నాడు జిల్లా కారంపూడి మండలం లో సెయింట్ జాన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఐఐటి మెంటర్ అకాడమీకులు సంవత్సరం మొత్తం ఐఐటీలో అత్యధిక మార్పులు సాధించడం విద్యార్థులు విజయభేరి కార్యక్రమం. ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా స్కూల్ కరెస్పాండెంట్ రెవరెండ్ మర్రి అనిల్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెయింట్ జాన్స్ స్కూల్లో మెంటర్ ఐఐటి నిర్వచనం అంత సంతోషంగా ఉందని ఈ ఐఐటి భవిష్యత్తులో విద్యార్థులకు ఎంత కూడా ఉపయోగపడుతుందని అని తెలిపారు. మెంటర్ అకాడమీ లో అత్యధిక మార్పు సాధించిన విద్యార్థులకు మెమొంటో, శిల్డ్, పశంస పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ రెవరెండ్ బినోమా మెంటర్ ఐఐటీ ని ఈ సంవత్సరం ప్రవేశ పెట్టావు విద్యార్థులు ఎక్కువ ఉత్సాహంతో ఐఐటి వీక్లీ ఎగ్జామ్స్ మంత్లీ గ్రాండ్ టెస్ట్ లో ఎక్కువ మార్కులు సాధించడం ఎంతో సంతోషంగా ఉందని అని తెలియువరిచారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్కూల్ ఉపాధ్యాయులు.సిబ్బంది. తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ కమిటీలో అవకాశం పూర్వజన్మ సుకృతం : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



బుచ్చిరెడ్డిపాళెం పట్టణ శివార్లలోని దుర్గా నగర్‌లో వెలసిన శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి , ఎమ్మెల్సీ మరియు నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బీద రవిచంద్ర తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఆలయ కమిటీలో సేవ చేసే అవకాశం లభించడం పూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు. ఆలయ నిర్వహణను సంప్రదాయాలకు మరియు ఆగమ శాస్త్రాలకు అనుగుణంగా నిర్వహించాలని ఆమె కమిటీ సభ్యులకు సూచించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ అమ్మవారి ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ అంకితభావంతో పాటుపడాలని ఎమ్మెల్యే ప్రసాద్ ప్రశాంత్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాలెం మండల తెలుగుదేశం పార్టీ మరియు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు దుర్గా నగర్ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇస్కపల్లిలో మత్స్యకారుల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి**



**విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్ అల్లూరు,ఇసుకపల్లి, ఆదివారం-12** నెల్లూరు జిల్లా, అల్లూరు మండలం ఇస్కపల్లి (చంద్రబాబు నగర్)లో కాపుల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. మత్స్యకారుల ఆహ్వానం మేరకు కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కాపులను అభినందించి ఘనంగా సత్కరించారు .కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి కాపులు,మత్స్యకారులు, పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు, ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బీద గిరి, మత్స్యకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ వాసవిమాత కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారి పునః ప్రతిష్ట మహోత్సవ ప్రత్యేక పూజలో పాల్గొన్న కనిగిరి ఇంచార్జ్ డాక్టర్ దద్దాల



**కనిగిరి (విజ్ఞాన్ రిపోర్టర్) ఏప్రిల్ 12 కనిగిరి టౌన్ ,** రామాలయం వీధిలో నూతనంగా నిర్మించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి పునః ప్రతిష్ట మహా కుంభాభిషేక మహోత్సవ వేడుకలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని ,ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి చల్లని దీవెనలు ప్రజల అందరిపై సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించిన కనిగిరి వైఎస్ఆర్ సీపీ ఇంచార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ ని దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు ఈసందర్భంగా ఇన్చార్జివర్యులు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు, ఆర్యవైశ్య సంఘం నాయకులకు ప్రత్యేక కృతజ్ఞత అభినందనలు తెలియజేశారు ఈ మహోత్సవ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ గఫార్, మడతల కస్తూరి రెడ్డి, మాదాల సుబ్బారావు, దేవకి రాజీవ్,దరిశి సుబ్రహ్మణ్యం, తడికమల్ల వెంకటేశ్వర్లు, బచ్చు వెంగళరావు గుప్తా, దేవకి రంగ సత్యవతి,పులి శాంతి, తమ్మనేని సుజాత, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, రాచర్ల నరేష్, పైడిమర్రి ఫణి బాబు, దర్శి ఫణి కుమార్ , పైడిమర్రి సుబ్బయ్య , పాలువాది జగదీష్, పాలువాది జయ రామచంద్ర,కంటు గురవయ్య, పోలక సిద్ధారెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, సిగ కృష్ణారావు, మండాది కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## బాలకృష్ణ చేతుల మీదగా నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కుమారుడి వివాహం..!

**-నూతన వధూవరులను ఆశీర్వదించిన రాజకీయ ప్రముఖులు..!**

**-బాలకృష్ణ రాకతో సందడిగా మారిన తిరుపతిలోని హోటల్ తాజ్..!**



నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కుమారుడు ప్రజయ్ సేనా రెడ్డి వివాహం అంగరంగ వైభవంగా జరిగింది.. రాజకీయ ప్రముఖులు, బంధుమిత్రుల సమక్షంలో నూతన దంపతులు ఒకటయ్యారు.. నందమూరి బాలకృష్ణ వివాహానికి హాజరయ్యారు.. ఆయన చేతులు మీదగా మంగళసూత్రాన్ని అందుకున్న ప్రజయి సేనా రెడ్డి వధువు మెడలో కట్టారు.. తిరుపతిలోనే హోటల్ తాజ్ లో జరిగిన ఈ వివాహ వేడుకకు మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు ప్రముఖులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.. టిడిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ రవిచంద్ర, రాజ్యసభ సభ్యులు మస్తాన్ రావు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, చంద్రగిరి ఎమ్మెల్యే నాని, తిరుపతి జిల్లా అధ్యక్షులు పనబాక లక్ష్మి , నరసింహ యాదవ్, సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ, పలమనేరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి, ఉమ్మడి నెల్లూరు, తిరుపతి జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు హాజరై నూతన దంపతులను మనసారా ఆశీర్వదించారు..

## బీసీల కోసం “దేనికైనా సిద్ధం”..!

**- గళమెత్తిన బిసి ఐక్యత భవన్ నేతలు**

**-ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుక**

**కావలి, విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్** బడుగు బలహీన వర్గాల రాజ్యాధికార సాధన కోసం,బీసీల అభివృద్ధి మరియు సంక్షేమం కోసం,వారి రక్షణ కోసం మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ స్ఫూర్తితో దేనికైనా సిద్ధమని, ఏ పోరాటాని కైనా సంసిద్ధంగా ఉన్నామని బీసీ ఐక్యత భవన్ నాయకులు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా తమ గళాన్ని వినిపించారు. కావలి పట్టణంలో శనివారం నాడు బిసి ఐక్యత భవన్ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి మరియు అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మానవతావాది, సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుక ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బీసీ ఐక్యత భవన్ నాయకులు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి,జోహార్ మహాత్మ జ్యోతిరావు పూలే అని నిన దించారు.భారతదేశంలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేసిన జ్యోతిరావు పూలేకు ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలోని కేంద్ర ప్రభుత్వం వెంటనే భారతరత్న ప్రకటించాలని బిసి ఐక్యత భవన్ నేతలు ఏక కంఠంతో నినదించారు.మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించాలని బీసీ ఐక్యత భవన్ నాయకులు కూటమి ప్రభుత్వాన్ని కోరారు.మహాత్మ జ్యోతిరావు



పూలే జయంతి సందర్భంగా కావలి రెడ్ క్రాస్ లో బిసి ఐక్యత భవన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.బిసి ఐక్యత భవన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిన్ని వరప్రసాదరావు రక్తదాన శిబిరంలో పాల్గొని స్వయంగా రక్తదానం చేయటం విశేషం.ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యత భవన్ రాష్ట్ర అధ్యక్షులు అద్దంకి ప్రభాకర్ రావు,బీసీ ఐక్యత భవన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఉరిటి గోవిందు,బీసీ ఐక్యత భవన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిన్ని వరప్రసాదరావు,బీసీ ఐక్యత భవన్ న్యాయసలహాదారుడు ఐ. సాయిప్రసాద్,కే శ్రీనివాసులు,కొండూరు వెంకటేశ్వర్లు,ప్రళయకావేరి శ్రీకాంత్,ఎల్లంగారి రాజు,షేక్ ఖాదర్ బాషా,యం.మాలకొండా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పుర ఎన్నికలకు సన్నాహాలు

పంచాయతీల్లో డివిజన్లు, వార్డుల పునర్విభజన ప్రక్రియ ప్రారంభమైంది. వీటిలో ప్రస్తుతం 3,206 డివిజన్లు, వార్డులున్నాయి. 2011 జనాభా లెక్కల ఆధారంగా వీటిని విభజించనున్నారు. పాత, కొత్త డివిజన్లు, వార్డులకు నాలుగు వైపులా హద్దులు (బౌండరీలు) నిర్ణయించాక ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చి, ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తారు. అనంతరం మార్పులు, చేర్పులతో కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి తుది ఆమోదం కోసం పంపనున్నారు. పునర్విభజనతో డివిజన్లు, వార్డుల సంఖ్య 3,942కి పెరగనుంది. అంటే.. కొత్తగా 736 అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్రంలో 12 నగరపాలక సంస్థలు, 75 పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లోని పాలకవర్గాల పదవీకాలం ఈ ఏడాది మార్చి 17తో ముగిసింది. మరో నగరపాలక సంస్థ, ఇంకో 12 పురపాలక, నగర పంచాయతీల్లో నవంబరులో ముగియనుంది. వీటన్నింటికి కలిపి ఇప్పుడు ఎన్నికలు నిర్వహించినా.. పాత పాలకవర్గాల పదవీకాలం ముగిసిన తరువాతే కొత్తగా ఎన్నికైన వారు బాధ్యతలు చేపడతారు. పురపాలక ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం ఇప్పటికే సంకేతాలివ్వడంతో అందుకు అనుగుణంగా పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ సన్నద్ధమవుతోంది. ఆగస్టు, సెప్టెంబరుల్లో ఎన్నికలు నిర్వహించాలన్న యోచనతో ఉన్నట్లు తెలుస్తోంది.

ఈ క్రమంలోనే డివిజన్లు, వార్డుల పునర్విభజనకు వేర్వేరుగా నోటిఫికేషన్లను ఇటీవల జారీ చేసింది. ముందుగా నిర్ణయించిన ప్రకారం ఈ నెలాఖరుకు పునర్వభజన ప్రక్రియ పూర్తి చేయాలి. అధికారులు, సిబ్బంది జనగణన ఏర్పాట్లలో ఉన్నారన్న పురపాలక, నగరపాలక సంస్థల విజ్ఞప్తిపై వచ్చే నెలాఖరు వరకు గడువు పెంచారు. పునర్విభజనపై కొన్నిచోట్ల రెండు రోజుల క్రితం క్షేత్రస్థాయి పరిశీలన ప్రారంభమైంది. ప్రస్తుతం ఒక్కో డివిజన్, వార్డుని రెండుగా విభజించొచ్చని అంచనా. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, తిరుపతి, కడప నగరపాలక సంస్థల్లో ఒక్కోచోట 20 వరకు డివిజన్లు పెరగనున్నాయి.

**కోర్టు కేసులు తేలాకే మరో 23 చోట్ల ఎన్నికలు:** రాష్ట్రంలో 23 పుర, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీలకు సంబంధించి కోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్నందున.. వాటికి ప్రస్తుతానికి ఎన్నికలు నిర్వహించకపోవచ్చని తెలుస్తోంది. చుట్టుపక్కల పంచాయతీలు, గ్రామాలను పుర, నగరపాలక సంస్థల్లో గత మున్సిపల్ ఎన్నికల ముందు విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ అప్పట్లో పలువురు కోర్టుల్లో కేసులు వేశారు. ఇవి పరిష్కారమయ్యాక వాటిలో ఎన్నికల నిర్వహణకు ప్రత్యేకంగా నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం ఉంది.

## శ్రీ అంకమ్మతల్లి అమ్మవారికి ఎమ్మెల్యే ఇంటూరి పూజలు



**కందుకూరు ( విజ్ఞాన్ రిపోర్టర్) ఏప్రిల్ 12** కందుకూరు నియోజకవర్గంలో వలేటివారిపాలెం మండలం కూనిపాలెం గ్రామంలో, శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి అమ్మవారికి పొంగళ్ళు సందర్భంగా, గ్రామస్తుల ఆహ్వానం మేరకు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరై, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులంతా కలిసిమెలిసి తిరునాళ్లు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే కి ఆత్మీయ స్వాగతం పలికి, ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై స్థానికులతో కొద్దిసేపు చర్చించారు ఈ వేడుకల్లో వలేటివారిపాలెం మండల టీడీపీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, మాజీ సర్పంచ్ నవులూరి రాజా రమేష్, గ్రామస్తులు తాటికొండ రమణయ్య, ఘట్టమనేని మాల్యాద్రి, చెంచునాయుడు, అనుమోలు సుధాకర్, దామా రమేష్, తోకల నరసింహం, నేతి నరసింహం, నవులూరి చెంగలరావు, రమణయ్య, గంగాడి నరసింహులు, మేకనబోయిన వెంకటేశ్వర్లు, ఘట్టమనేని లక్ష్మీ నరసింహం తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.



**విజ్ఞాన్ దినపత్రిక కోవూరు రిపోర్టర్ :** మాజీ నూడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ కుమారుడి వివాహ వేడుకకు హాజరై.. నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి. నెల్లూరు ఇందుకూరుపేట లో మాజీ నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ కుమారుడి వివాహ వేడుకకు వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ నియోజకవర్గ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరై .. నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అక్కడ విచ్చేసిన.. పలువురు నేతలతో చంద్రశేఖర్ రెడ్డి ఆప్యాయంగా మాట్లాడారు.

## దామిశెట్టి నూతన దంపతులను ఆశీర్వదించిన రామిరెడ్డి



కావలి పట్టణము పాతఊరులో నివాసముంటున్న రాజకీయ నాయకులు మరియు ప్రముఖ వ్యాపార వేత్త అయిన స్వర్గీయ దామిశెట్టి అగ్గి రామయ్య(ణూా=) కుమారుడైనా దామిశెట్టి శ్రీహరిరావు - వెంకట పద్మలత ల కుమారుడు దామిశెట్టి తిరుమల కుమార్ - కోడలు శ్రీలక్ష్మిలకు ఈనెల 8వ తేది వివాహము జరిగిన సందర్బంగా నూతన దంపతులను కావలి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గౌరవ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గారు వారి గృహమునకు విచ్చేసి ఆ నూతన దంపతులకు తమ అమూల్యమైన వివాహ శుభాకాంక్షలు మరియు ఆశీస్సులు అందచేశారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి దామిశెట్టి సుధీర్ నాయుడు, వైస్సార్సీపీ పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, వైస్సార్సీపీ జిల్లా నాయకులు కామరాజు, గంధం ప్రసన్నాంజనేయులు, మెట్టుకూరి అమరజీవిరెడ్డి, ద్రోణాదుల వెంకట్రావు, మరియు కావలి నియోజకవర్గంలోని ఇతర వైస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

Printed by : KomalaguntaNageswararao, D.No.16-256/3,Up Stair,Near Hanuman Temple, Sankaraiah Bulidings, Rayaji Street, Nellore,Sri Potti Sriramulu Nellore Dist, ANDHRAPRADESH PIN NO -524001
Published by : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Owned by : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R Nellore District.
Printed at : Deepakroshan Graphics, Digital & Multicolour Printers, D.No.16-256/3,Up Stair,Near Hanuman Temple, Sankaraiah Buldings, Rayaji Street, Nellore,Sri Potti Sriramulu Nellore Dist, ANDHRAPRADESH PIN NO -524001
Published at : D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Editor : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.